# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 24-02-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **గత దశాబ్దంలో భారతదేశంలో మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.**
2. **2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వెల్లడించారు.**
3. **రాష్ట్ర ప్రభుత్వం 2025-26కు సంబంధించిన బడ్జెట్‌ను ఈనెల 28న శాసన సభలో ప్రవేశ పెట్టనుంది.**
4. **మున్సిపాలిటీలలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని మంత్రి పి. నారాయణ తెలిపారు.**

4. **శ్రీసత్యసాయి జిల్లా నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మ పరంపరాగత్ పురస్కాన్ని అందుకున్నారు.**

==========================

ప్రపంచ ఆర్థిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ కొనసాగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులు, అభివృద్ధికి మధ్యప్రదేశ్ రాష్ట్రం వ్యాపార గమ్యస్థానంగా మారుతోందన్నారు. గత దశాబ్దంలో భారతదేశంలో మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని ప్రధానమంత్రి పేర్కొంటూ....

వాయిస్ 23 సెకన్లు

-------------------------

రాష్ట్ర శాసన బడ్జెట్ సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి. సమావేశాలకు శాసనసభాపతి సిహెచ్. అయ్యన్నపాత్రుడు, తెలుగుదేశం పార్టీ శాసనసభ పక్ష నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ శాసనసభ పక్ష నేత, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత, వైఎస్‌జగన్మోహన్ రెడ్డిలతో పాటు ఇతర మంత్రులు, శాసనసభ్యులు హాజరయ్యారు.

ఇందులో భాగంగా గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. అవకాశాలు ఇస్తేనే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలందిస్తారని కందుకూరి వీరేశలింగం పంతులు వాక్యాన్ని ఉటంకిస్తూ..

...వాయిస్... 32 సెకన్లు

---

అనంతరం బిజినెస్ అడ్వైజరీ కమిటీ –బీఏసీ సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 21వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. ఈనెల 28న 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.

మరోవైపు .. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు చేసిన నినాదాల మధ్యే గవర్నర్ ప్రసంగం కొనసాగింది. అనంతరం సభను రేపటికి వాయిదా వేశారు.

---

మున్సిపాలిటీలలో వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని రాష్ట్ర పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ తెలిపారు. నెల్లూరులో వివిధ పార్కుల సుందరీకరణ పనులకు ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నెల్లూరు నగరంలోని పార్కులన్నింటిని ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. భూమార్పిడికి సంబంధించిన నాలా పన్నును తొలగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో వివిధ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలియచేశారు.

---

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకూడదని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ పరీక్షల విధులలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, స్క్వాడ్ సభ్యులకు నిన్న ఒంగోలులో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంపై చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలియజేస్తూ....

వాయిస్ 35 సెకన్లు

---

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండల నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మ పరంపరాగత్ పురస్కాన్ని అందుకున్నారు. ఢిల్లీలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆమెకు నిన్న ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ నెల 7 నుంచి నిన్నటి వరకు ఢిల్లీలో 38వ సూరజ్ కుండ్ అంతర్జాతీయ హస్తకళల మేళా నిర్వహించారు. దేశవ్యాప్తంగా 1300 మంది కళాకారులు పాల్గొనగా.. ఆరుగురిని అవార్డులకు ఎంపిక చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన శివమ్మకు అవార్డు, ప్రశంసాపత్రం, 11 వేల

రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా శివమ్మ మాట్లాడుతూ, ఈ అవార్డు దక్కడం ఆనందంగా ఉందని, తోలుబొమ్మల కళాకారులకు దక్కిన గౌరవమిదని పేర్కొన్నారు.

---------------------------

రైతులకు పెట్టబడి సాయం అందించే లక్ష్యంతో ప్రధానం మంత్రి పీఎం కిసాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. అందులో భాగంగా పీఎం కిసాన్ పథకం కింద 19వ వాయిదా నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బీహార్‌లోని భగల్పూర్‌లో విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికి పైగా రైతులు 21 వేల 500 కోట్ల రూపాయల సహాయాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ కింద అందుకోనున్నారు. కాగా ఇప్పటి వరకు పిఎం  కిసాన్ పథకం కింద దేశంలో 11 కోట్ల రైతు కుటుంబాలకు 3 లక్షల 46 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేశారని మంత్రి చెప్పారు.

---------------------------

ప్రముఖ తెలుగు కవి, రచయిత, అనువాదకులు... దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి వర్ధంతి ఈరోజు. తెలుగు భావ కవితా సాహిత్యంలో... కృష్ణశాస్త్రి విశిష్ట స్థానం సంపాదించారు. తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురంలోని రావువారి చంద్రపాలెం గ్రామంలో 1897 నవంబరు 1వ తేదీన ఆయన జన్మించారు. 1918లో విజయనగరంలో డిగ్రీ పూర్తి చేసి... పెద్దాపురం మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. 1945 నుండి ఆకాశవాణిలో విధులు నిర్వర్తిస్తూ... అనేక పాటలు, నాటికలు రచించారు. మల్లీశ్వరి చిత్రంతో తెలుగు చలన చిత్రరంగంలో గేయ రచయితగా అడుగుపెట్టారు. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ'గా పేరొందిన కృష్ణశాస్త్రి... 1980 ఫిబ్రవరి 24న తుదిశ్వాస విడిచారు.

---------------------------

గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని ప్రకాశం జిల్లా నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి కమల్ సా అన్నారు. ఒంగోలులోని మున్సిపల్ పాఠశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిన్న  నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ సా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఫిట్ ఇండియా కార్యక్రమ స్ఫూర్తితో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.  మూడు అంశాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలుపుతూ,

వాయిస్ ...24 సెకన్లు

---------------------------

నంద్యాల జిల్లాలోని శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గవర్నర్‌కి అబ్దుల్ నజీర్ ఈ సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక హెలికాప్టరులో శ్రీశైలం వెళ్ళనున్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోనున్నారు. రాత్రికి శ్రీశైలంలో గవర్నర్ బస చేస్తారు. రేపు ఉదయం శ్రీశైలం నుంచి విజయవాడకు బయలుదేరి వస్తారు. కాగా... ఆలయంలో శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆది దంపతులు ఈ సాయంత్రం పుష్పపల్లకిలో ఆశీనులై ప్రత్యేక పూజలందుకొనున్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు.

=====================